**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : సెప్టెంబర్ 14, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: శ్రీకాకుళం జిల్లా, వంగర మండలం, లక్ష్మీంపేట దళితులకు ఇచ్చిన హామీల అమలు, భూ పంపిణీ గురించి...**

శ్రీకాకుళం జిల్లా, వంగర మండలం, లక్ష్మీంపేట గ్రామం దళితులపైన అదే గ్రామానికి చెందిన (బిసి) కాపు పెత్తందార్లు 2012 జూన్ 12న ఉదయం దళిత పేటపై దాడిచేసి కిరాతకంగా ఐదుగురు (5) దళితులను హత్యచేశారు. ఈ హత్యలు జరిగి నేటికి నాలుగు సంవత్సరాలుగావస్తుంది. లక్షింపేట దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదు. ఈ దాడిలో 5గురు చనిపోగా 22 మంది పూర్తిగా క్షతగాత్రులు అయినారు. వారిలో 19 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని 2013 జూన్ 1వ తేదీన 69జివో విడుదల చేసింది. ఆ జీవో నేటికీ అమలుకు నోచుకోలేదు. ప్రతి కుటుంబానికి 1 ఎకరం సాగుభూమి ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వాస్తవానికి లక్ష్మింపేట హత్యలకు ప్రధాన కారణం అయిన మడ్డువలస రిజర్వాయరు భూమి ఇస్తామని అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మడ్డువలస రిజర్వాయర్ భూమి సర్వే చేసి భారీ వర్షాలు వచ్చినాగానీ సుమారు 67 ఎకరాలు ముంపుకు గురికాదని తేల్చారు.

ఆ 67 ఎకరాలను లక్షింపేట దళితులకు ఇవ్వవచ్చునని ఇరిగేషన్ శాఖ అధికారులు అప్పటి కలెక్టరుకు వ్రాత పూర్వకంగా తెలియజేశారు. ఈ మిగులు భూములను లక్షింపేట దళితులకు ఇవ్వమని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా ఇప్పటికీ అమలు జరగలేదు.

లక్షింపేటను ఆదర్శవంతమైన గ్రామం చేస్తాం, అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఆ దిశగా ప్రయత్నం జరగలేదు. సత్వర న్యాయంకోసం కోర్టు ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా కేసు ట్రైల్‌కు రాలేదు, పూర్తికాలం న్యాయమూర్తి లేరు. ఇక్కడ సిబ్బందిని డిప్యూటీషన్లపై ఇతర కోర్టులకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

లక్షింపేట దళితులకిచ్చిన హామీలన్నీ 3 నెలల్లోగా అమలుజేయాలని ఎస్సీ/ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కారెం శివాజీ 2016 జూన్ 25-26 తేదీల్లో జరిగిన పర్యటన సందర్భంగా అధికారుల్ని ఆదేశించినా ఇంతవరకు ఏ ఒక్క ఫైల్ కదల్లేదు. కనుక తమరు జోక్యం చేసుకొని వెంటనే అమలుచేయాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

(signature)

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి